క్లుప్తంగా

పరామర్శ



అల్లూరు: మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తోడేటి రమణయ్య కుటుంబాన్ని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు బీద రమేష్, దేవరాళ్ల సుబ్రహ్మణ్యం ఉన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



మస్తాన్ మృతదేహం

అనుమసముద్రంపేట: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఏఎస్‌పేటలోని కృష్ణమందిరం వీధిలో గురువారం చోటు చేసుకుంది. ఏఎస్సై నజీర్ తెలిపిన వివరాల మేరకు.. ఏఎస్‌పేటకు చెందిన మస్తాన్(50) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రోజులాగే కృష్ణమందిరం వీధిలోని ఓ ఇంటి మిద్దెపైన పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏఎస్సై నజీర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మస్తాన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. మృతుడు గత కొన్నేళ్లుగా దర్గా ప్రాంతంలో ఒక్కడే నివసిస్తున్నాడు. స్థానికులు ఎవరికీ మృతుడి కుటుంబ సభ్యుల వివరాలు తెలియదు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఏఎస్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు

చేజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొమ్మి సిద్దులనాయుడు తెలిపారు. మండలంలోని తూర్పుపల్లి సచివాలయం పరిధిలో ఉన్న పుల్లనీళ్లపల్లి, చలపనాయుడుపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జి.కృష్ణారెడ్డి, నాయకులు మల్లికార్జున, కె.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి

జలదంకి: అధికారులు, ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ గోచిపాతల వెంకట రమణయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ బాబు, జెడ్పీటీసీ సభ్యుడు మేదరమెట్ల శివలీల, తహసీల్దార్ రమణారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఎంఈఓ శ్రీధర్, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఏఓ శైలజ, ఐసీడీఎస్ సీడీపీఓ పద్మజా కుమారి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం



బుక్‌లెట్ అందజేస్తున్న రాజారెడ్డి

సీతారామపురం(ఉదయగిరి): 2024 ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి పిలుపునిచ్చారు. సీతారామపురంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చెరుకుపల్లి రమణారెడ్డి, ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, నేతలు, అధికారులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం



మాట్లాడుతున్న ఆర్డీఓ కె.మధులత

ఆత్మకూరు: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్డీఓ కురబ మధులత అన్నారు. బాల్య వివాహాలను అరికట్టడంపై ఆత్మకూరుకు చెందిన క్రైడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వి.శ్రీహరి ఆధ్వర్యంలో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన బాలికలకే వివాహ ప్రయత్నాలు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ షేక్ నజీర్‌బాషా, హెచ్‌ఎం కోటేశ్వరమ్మ, ఎంజీఓ సంస్థల నిర్వాహకుడు ఎస్.పెంచల నరసయ్య, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసులు, రత్నం, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్

- వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి

సీతారామపురం(ఉదయగిరి): ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దిక్సూచిగా నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి పేర్కొన్నారు. సీతారామపురం బిట్-1 సచివాలయంలో గురువారం జరిగిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజలకు అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. 2024 ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం శాఖల వారీగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను అధికారులు వెల్లడించారు. తదుపరి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చెరుకుపల్లి రమణారెడ్డి, ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బాలినేని మాబయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్ననే మళ్లీ సీఎం చేసుకుందాం

ఆత్మకూరు: రాష్ట్రంలో అన్నివర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఇరిగేషన్ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ బల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. తొలుత సచివాలయం పరిధిలోని 3 వార్డుల్లో లబ్ధిదారులకు లభించిన సహాయం, వివరాలున్న డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్ కుమార్ మాట్లాడారు. సచివాలయం పరిధిలో రూ.22 కోట్లకుపైగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు లభించినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఆదర్శంగా ఉండడంతో పలు రాష్ట్రాలు ఈ సంక్షేమాలను అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు డాక్టర్ కౌసల్యమ్మ, టి.తిరుపతమ్మ, పి.రాధికారెడ్డి, కె.రమాదేవి, షేక్ మహబూబ్‌బాషా, రాజశేఖర్, నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కె.చిన్నపరెడ్డి, షేక్ రహీం, రిజ్వాన్, కలాం, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధి

కొండాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పాలన చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుడవళ్లూరు సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ముందుగా గుడవళ్లూరు సచివాలయ మండల కన్వీనర్ యారం నరసింహారావు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులురెడ్డి, మండల మాజీ కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పెద అంకయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉదయగిరి: సీతారామపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించిన రాజారెడ్డి తదితరులు

బట్టేపాడు సచివాలయంలో..

ఆత్మకూరురూరల్: మండలంలోని బట్టేపాడు సచివాలయంలో గురువారం ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, స్థానిక నాయకులు పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం బట్టేపాడులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బజాక్ ప్రవీణ్, ఈఓపీఆర్‌డీ ఉషారాణి, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, వీఆర్‌ఓ బికారి సాహెబ్, జేసీఎస్ మండల కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, ఆత్మకూరు, బట్టేపాడు సొసైటీ అధ్యక్షులు సానా వేణుగోపాల్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, నాయకులు, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం సచివాలయం-1 పరిధిలో..

సోమశిల: అనంతసాగరంలోని సచివాలయం-1 పరిధిలో గురువారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను తెలిపే డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, సర్పంచ్ శోభ, సొసైటీ అధ్యక్షుడు కేతా రామకృష్ణారెడ్డి, పాతాళపల్లి సర్పంచ్ ఓబులరెడ్డి, గౌరవరం సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కరిముద్దీన్, సచివాలయ కన్వీనర్ బత్రెడ్డి నాగేంద్ర, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం అనంతసాగరం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు.



జలదంకి బస్టాండ్ సెంటర్‌లో..

అనుమసముద్రం సచివాలయంలో..

అనుమసముద్రంపేట: ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని జేసీఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అనుమసముద్రం సచివాలయంలో నిర్వహించారు. ముందుగా వైఎస్సార్, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పందిళ్లపల్లి రాజేశ్వరమ్మ, సర్పంచ్ కుడారి హజరత్తమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు సంధానీబాషా, షౌకత్‌అలీ, షేరాజ్‌ఖాన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రియాజ్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో..

మర్రిపాడు: ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని గురువారం మర్రిపాడు సచివాలయంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ సిద్దంరెడ్డి మోహన్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సోమల మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగమణి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు, సర్పంచ్ షేక్ బీబీజాన్, చంద్రా నారాయణస్వామి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు పాల్గొన్నారు.

సంగం సచివాలయం-1లో..

సంగం: స్థానిక సచివాలయం-1లో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. సత్రం స్కూల్ సమీపంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సర్పంచ్ రమణమ్మ, సీనియర్ నేత కంటాబత్తిన రఘునాథరెడ్డి, ఎంపీడీఓ గోపి, ఈఓపీఆర్ డి.రమేష్, వ్యవసాయాధికారి శ్రీహరి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి బిట్ -1 సచివాలయం పరిధిలో..

కలిగిరి: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో కలిగిరి బిట్ -1 సచివాలయం పరిధిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ సీహెచ్ సుబ్బారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొర్రా మస్తాన్‌రెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు బిట్-1 సచివాలయ పరిధిలో..

దుత్తలూరు: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దొంతిరెడి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం దుత్తలూరు బిట్-1 సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలు తెలిపే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం దుత్తలూరు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యనమల సుబ్బమ్మ, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు మండ్ల శివ, జేసీఎస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ చుండి చైతన్య, నాయకులు సింగవరపు గంగాధరరెడ్డి, యనమల బాలాజీ, కండ్లగుంట కృష్ణారెడ్డి, రంగయ్యనాయుడు, చుండి బ్రహ్మారెడ్డి, రామిరెడ్డి విజయ్, తిరివీధి చెన్నకేశవులు, ఎంపీడీఓ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

సచివాలయం-5 పరిధిలో..

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులోని సచివాలయం-5 పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. బీసీకాలనీలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేష్‌బాబు, ఈఓపీఆర్డీ కామేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సాదం మౌనిక, యాకసిరి భవాని, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయ్‌రెడ్డి, పల్లాల కొండారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సుజన, జేసీఎస్ కన్వీనర్ ప్రసాద్, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జలదంకి-1 సచివాలయం పరిధిలో..

జలదంకి: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని జలదంకి-1 సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జలదంకి బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కన్వీనర్ మాలకొండారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సిబ్బంది, వలంటీర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. రాత్రి పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మేదరమెట్ల శివలీల, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, నాయకులు రావి ప్రసాద్‌నాయుడు, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, కోర్నిపాటి రామిరెడ్డి, సురె వెంకటశేషారెడ్డి, తమ్మినేని సతీష్, బోడిమండ్ల కృష్ణారెడ్డి, డాకా గోపాల్‌రెడ్డి, గండు కృష్ణారెడ్డి, దామెర్ల దేవదాస్, గుమ్మడి రమేష్, కమతం సుబ్బారావు, చెరెడ్డి మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు.

వరికుంటపాడు సచివాలయంలో..

వరికుంటపాడు: ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం వరికుంటపాడు సచివాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాల బోర్డును ఎంపీడీఓ శ్రీదేవి, ఎంపీపీ జి.వెంకటలక్ష్మమ్మ, జేసీఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ అలీఅహ్మద్, తిరుపతినాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జి.రామాంజనేయులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యుడు జిలానీ బాషా, సొసైటీ డైరెక్టర్ జక్కం శ్రీనివాసులురెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దాసరి ఎర్ర ఓబయ్య, సర్పంచ్ కె.దిలీప్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



చేజర్ల: మాట్లాడుతున్న ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి



ఆత్మకూరురూరల్: బట్టేపాడు సచివాలయంలో..



సోమశిల: మాట్లాడుతున్న ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ



అనుమసముద్రంపేట: సచివాలయం వద్ద..



సంగం: డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరిస్తున్న నాయకులు



కలిగిరి: మాట్లాడుతున్న రవీంద్రారెడ్డి



దుత్తలూరు: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించిన నాయకులు



ఉదయగిరి: వింజమూరు సచివాలయం-5 పరిధిలో..



మర్రిపాడు: వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



వరికుంటపాడు: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చేజర్ల: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లోనూ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. చేజర్లలోని సచివాలయంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసిన ఎంపీపీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపడతారని, మేకపాటి విక్రమ్‌రెడ్డి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే గెలుస్తారని తెలిపారు. రాత్రి పల్లె నిద్ర చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీర్ల పార్థసారథి, జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలంగాధర్‌రెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులునాయుడు, ఉప సర్పంచ్ ఉడతా పుల్లయ్య, పుట్టుపల్లి ఎంపీటీసీ సభ్యుడు మస్తాన్, నాయకులు బి.మాలకొండారెడ్డి, రవీంద్రనాయుడు, శేఖర్‌రెడ్డి, వెంకటరత్నం, వెంకటరెడ్డి, మస్తాన్‌రెడ్డి, రాంబాబు, రత్నారెడ్డి, అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉప ఖజానా కార్యాలయాల ప్రారంభం


వింజమూరు(ఉదయగిరి): ఉదయగిరి, వింజమూరు మండల కేంద్రాల్లో రూ.1.08 కోట్ల వ్యయంతో నిర్మించిన ఉప ఖజానా కార్యాలయాలను గురువారం వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేపాటి రాజారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప ఖజానాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు అండగా ప్రభుత్వం



అందరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పలువురు పేర్కొన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్రను పురస్కరించుకొని కడనూతలలోని ఆరెస్సార్ ఇంజినీరింగ్ కళాశాలలో డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, వ్యాపారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ఉన్నత విద్యావంతులతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. – సాక్షి ప్రతినిధి, నెల్లూరు


వ్యాపారులకు ప్రోత్సాహం



వ్యాపారులకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోంది. జంగారెడ్డిగూడెంలో కొంతమంది అధికారుల అత్యుత్సాహం కారణంగా బెల్లం తయారు చేస్తున్న రైతులు, విక్రయిస్తున్న వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపి రైతులు, వ్యాపారులకు అండగా నిలవడం అభినందనీయం.

– తిరువీధి ప్రసాద్, చింతపందు, బెల్లం వ్యాపారుల అసోసియేషన్ ప్రతినిధి

విద్య, వైద్య రంగాలపై చొరవ అభినందనీయం




విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. న్యాయవ్యవస్థలోనూ మార్పులు చేపట్టాల్సిన అవసరం ఉంది. కావలిలో ఏడీజే కోర్టు ఏర్పాటు అంశం పెండింగ్‌లో ఉంది. ఈ విషయంలో చొరవ చూపడంతో పాటు పేద న్యాయవాదులకు నివేశన స్థలాలను కేటాయించాలి.

– జొన్నలగడ్డ శ్రీదేవి, న్యాయవాది, కావలి

పేదలకు ఉచిత న్యాయ సహాయం

- సీనియర్ సివిల్ జడ్జి రాజేష్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్

ఆత్మకూరు: పేదలు న్యాయస్థానంలో ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ సూచించారు. గురువారం ఆత్మకూరులోని కోర్టు ఆవరణలో జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రాజేష్ మాట్లాడుతూ జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఎలా ఉందో, పేదలు ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు కూడా ఉందని తెలిపారు. జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి డీఎస్పీ ఎస్.కోటారెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ జి.వేణు, ఎస్సై ముత్యాలరావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నపరెడ్డి, ఐ.మాల్యాద్రి, వెంకటేశ్వర్లు, న్యాయవాదులు ఎల్‌వీ రమణయ్య, తిరుపతమ్మ, కేవీ శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఏర్పాటు పూర్తి

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల బూత్ కమిటీల ఏర్పాట్లు పూర్తయినట్లు వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు పట్టణ బూత్ మేనేజర్ సయ్యద్ జమీర్ గురువారం తెలిపారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు 23 వార్డుల పరిధిలో బూత్ కమిటీలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు నేవీ శిక్షణ తరగతులు



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

అల్లూరు: మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో ఉన్న ఆదర్శ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నేవీ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రిల్, ఫైరింగ్, స్విమ్మింగ్ తదితర అంశాలపై శిక్షకుడు అల్లు ఈశ్వరరావు విద్యార్థులకు వివరించారు. ఇండియన్ నేవీ ఆవశ్యకత, వివిధ రకాల యుద్ధ నౌకలు, వాటి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.మాల్యాద్రి, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ బస్సు బోల్తా



ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంవీఐ రాములు

మర్రిపాడు: జాతీయ రహదారిపైకి ఒక్కసారిగా వచ్చిన గేదెలను తప్పించబోయి అదుపుతప్పి ట్రావెల్స్ బస్సు రోడ్డు పక్కన బోల్తా పడిన ఘటన బూదవాడ సమీపంలో గురువారం వేకువన చోటు చేసుకుంది. వివరాలు..బెంగళూరు నుంచి వినుకొండకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బూదవాడ సమీపంలోకి రాగానే జాతీయ రహదారిపైకి ఒక్కసారిగా గేదెలు అడ్డొచ్చాయి. డ్రైవర్ వాటిని తప్పించే క్రమంలో చాకచక్యంగా వ్యవహరించి బస్సును పక్కకు తిప్పడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులోని 33 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం ప్రయాణికులను ఇతర బస్సుల్లో గమ్యస్థానాలకు పంపారు. ప్రమాద ఘటనా స్థలాన్ని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు పరిశీలించారు. బస్సు ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి డ్రైవర్ మద్యం తాగి ఉన్నారా..లేదా అనే వివరాలను సేకరించారు. డ్రైవర్ చాకచక్యం కారణంగానే పెను ప్రమాదం తప్పిన విషయాన్ని గుర్తించి డ్రైవర్‌ను అభినందించారు.